ప్రజాశక్తి

శనివారం 9 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

12న బివి రాఘవులు రాక

'వెలిగొండ'ను

పరిశీలించనున్న సిపిఎం

పొలిట్‌బ్యూరో సభ్యులు

సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈ నెల 12న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి. రాఘవులు వస్తున్నారని, ఆయన వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు. అనంతరం మార్కాపురం పట్టణం లోని ప్రెస్‌క్లబ్‌లో వెలిగొండపై 'సిపిఎం ప్రజాపోరు' సదస్సు జరుగుతుందని, సదస్సులో బివి రాఘవులు ప్రసంగిస్తారని తెలిపారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరారు. నిర్వాసితులకు ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీని వెంటనే ▶ 2లో

ఇంటింటికీ కుళాయి
ఇచ్చేదెప్పటికో.?

- గడువు ముగిసిన కేంద్ర జలజీవన్ మిషన్
- ఇప్పటివరకూ సగం ఇళ్లకే కుళాయిల బిగింపు
- తాగునీటి లక్ష్యం నెరవేర్చడంలో ఇప్పటికీ వైఫల్యమే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అందరికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ లక్ష్యాలను సాధించడంలో చతికిలపడింది. పల్లెల్లో ఇంటింటికీ కుళాయి కాదు కదా నీటి కోసం బిందెలు తీసుకుని పొలాల్లోకి పోవాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. నీటి కోసం ఎండాకాలంలో బిందెలతో రోడ్లెక్కుతున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. ట్యాంకర్లతోనే నీటిని ఇస్తే గానీ దాహం తీరే పరిస్థితి లేదు. ఈ బాధల నుంచి తప్పించేందుకు చేపట్టిన పథకాలు ఏమీ ఆచరణలో జనానికి అక్కరకు రావడం లేదు. ఏళ్ల తరబడి ఫ్లోరిన్ వంటి నీటి సంబంధిత వ్యాధులు జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ఈ జలజీవన్ పథకం అమలవుతోంది. 2019లో ప్రధాని నరేంద్ర మోడీ జలజీవన్ మిషన్‌ను ప్రకటించారు. దీని కింద సగం నిధులు కేంద్రం ఇస్తుండగా సగం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి. గ్రామాల్లో తాగునీటి పథకాల నుంచి ఇంటింటికీ కుళాయిని ఏర్పాటుచేయాలి. ఇది ఈ పథకం ఉద్దేశం. జిల్లాలో 4,77,655 ఇళ్లను కుళాయిలు వేయడానికి గుర్తించారు. 20.28 లక్షల మంది జనాభాకు నీటిని అందించాలన్నది ఉద్దేశం. ఇందుకోసం 2571 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ▶ 2లో

బహిరంగ ప్రదేశాలలో
మద్యం సేవిస్తే ఉపేక్షించం..

- గత మూడు నెలల్లో 2,231 మందిపై కేసులు నమోదు
- ఎస్పీ తుషార్ డూడి

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిల్లోని పోలీస్ అధికారులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం ▶ 2లో

'పీసీ పల్లి'ని వెలిగొండ పరిధిలో చేర్చాలని వినతి

ప్రజాశక్తి-పీసీపల్లి

మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని పిసిపల్లి మండల సమగ్ర అభివృద్ధి వేదిక కమిటీ ఆధ్వర్యంలో, శుక్రవారం స్థానిక శాసనసభ్యులు పీసీ పల్లికి వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. మండల జనరల్ బాడీ సమావేశంలో మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని, ఆయకట్టు పరిధిలో చేర్చి మండలంలోని చెరువులన్నింటికీ సాగర్ నీటిని నింపాలని, మండలంలోని తాగు నీటి అవసరాల కోసం సాగర్ నీటిని అన్ని గ్రామాలకు పైప్ లైన్ ద్వారా సరఫరా చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వేమూరి రామయ్య, ఏనుగుంట నాగేంద్రబాబు, మాచర్ల మహేష్, ములక నాగేశ్వరరావు ఉన్నారు.

ADDANKI MUNICIPALITY
E- Procurement Tendar Notice

S. No	Tendar Notice No	Name of the work	Estimate Amount (Rs.in Lakhs)
1	08/NIT/2024-25 to 12/NIT/2024-25	Addanki Municipality Construction of Compound wall, Supply of street Lights & Borewell Materials,filling of Potholes and CC Road works	39.50

Download Start Date & Time : 07-11-2024 6.00 PM
Download End Date & Time : 21-11-2024 5.00 PM
Receipts of Bids end Date & Time : 22-11-2024 4.00 PM
PQ State Opening Date &Time : 22-11-2024 4.30 PM

For further details visit " www.eprocurement.gov.in"

Contact phone No : 7331143660

Commissioner
Addanki Municipality

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. 921/22, 916/22, 917/22
O.S. NO: 169/2024

ముప్పా రామాంజనేయులు .... పిటీషనరు/ వాది

V/s

ముప్పా అంకయ్య మరికొందరు
... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

R7) చెన్నుపాటి సుజాత W/o సురేష్ ,
నార్త్ బజారు, రావినూతల (గ్రామం)
కొరిశపాడు (మండలం), బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో చనిపోయిన ముప్పా అంకయ్యకు వారసులుగా చేర్పించుటలో అయిన ఆలస్యము మరియు మిమ్ముని వారసులుగా చేర్చమని కోరుచూ మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 25-11-2024 న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో పిటిషనను మీ పరోక్షముగా తీర్మానింపబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 74/2011

గుడిపాటి రమాదేవి .....వాది

V/s

గుడిపాటి వెంకటరత్నం వగైరా .... ప్రతివాదులు

To

D9) గంగవరపు లక్ష్మి W/o ఏడుకొండలు
పులిపాడు(గ్రామం), ముండ్లమూరు (మండలం)
ప్రకాశం (జిల్లా)

పై దావాలో వాది నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున నీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ నిమిత్తం వాయిదా 22-11-2024 తేదికి వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నీవు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది ని 22-11-2024

// కోర్టు వారికి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి: కరి రామకృష్ణారావు B.A.,L.L.B
తేది : 06-11-2024 వాది తరఫున అడ్వకేట్, అద్దంకి.
సెల్ : 9849235720

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఏకాంబరం నాగేశ్వర రావు గారి కుమారుడు మారుతి ప్రసాద్, వయస్సు 29సం. మెట్టువారిపాలెం గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశంజిల్లా అను వారు నాకు ఇచ్చిన సంజాయిషి మేరకు దిగువ నోటీసు జారి చేయటమైనది.

తేది. 25-09-2024న తన స్వగ్రామం అయిన మెట్టువారిపాలెం గ్రామం నుండి నాగులుప్పలపాడు కు జిరాక్సు కోసమని నాగులుప్పలపాడు కు ఆటోలో బయలుదేరి నాగులుప్పలపాడు వెళ్లి చూడగా నా క్లయింటు భాగ్యులో ఉన్న దాక్యుమెంటు నెం. 1369/ 2010 రిజిస్టరు డాక్యుమెంటు కనిపించకుండా పోయినది. నాక్లయింటు చుట్టుప్రక్కల వారిని విచారించినను ఎటువంటి ఫలితము లేకపోయినది. సదరు డాక్యుమెంటు నెం. 1369/ 2010 ఎవరికైనా దొరికిన మాకు అప్పచెప్పిన వారికి తగిన పారితోషికము ఇవ్వగలవారము. సంప్రదించవలసిన చిరునామా

ఇట్లు
రామకృష్ణ A.V.
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9848624147

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT BAPATLA, BAPATLA DISTRICT
DISPUTE No. 07 / 2021

Between:
M/s Shriram Chits Pvt Ltd .. Repalle Branch Rep by its Legal Manager/G.P.A.Holder, ...Disputant
And
Banka Srinivasa Rao and others ......Opponents

OPI): Banka Srinivasa Rao S/o Venkata Ramana Hindu, Business, aged 48 years. R/o D.no 25-6-33/3, 3rd line Sri Ramanama Kshetram R. Agraharam, Guntur..OP2: Battula Venkateswara Rao, S/o Koteswara Rao, Hindu, Business, aged 40 years. R/o D. No 4-15-126/35. 1 Line Kondaiah Colony, Guntur.

Whereas the Plaintiff/disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs 8,54,331/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 19-11-2024 at O/o District Registrar, Bapatla 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 26th day of October 2024.
DEPUTY REGISTRAR OF CHITS, BAPATLA

ఇంటింటికీ కుళాయి..ఇచ్చేదెప్పటికో.?

(మొదటిపేజీ తరువాయి)

కుళాయిలు బిగించేందుకు రూ.696.77 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఇప్పటికే 1688 పనులు చేపట్టారు. 1103 పనులు పూర్తయ్యాయి. 294 పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు రూ.110.30 కోట్లు ఖర్చు పెట్టారు. 291 పనులను కాంట్రాక్టర్లు మొదలు పెట్టలేదు. మరో 883 పనులను నిలిపేశారు. ఇప్పటివరకూ 2,24,873 ఇళ్లకు కుళాయిలు వేశారు. ఇంకా 2,52,782 ఇళ్లకు కుళాయిలు బిగించాల్సి ఉంది. అంటే సగానికి పైగా ఇళ్లకు మిగిలే ఉన్నాయి. ఈ ఏడాదితో గడువు ముగియనుంది. మరో నెలలో ఈ పథకం గడువు తీరనట్లే.. కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుందనే ఐదేళ్లలో సాధించాల్సిన లక్ష్యం నెరవేరలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించే ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. ఇంకా సగం ఇళ్లకు కుళాయిలు బిగించాల్సి ఉంది. ఇప్పుడు మళ్లీ ఈ పథకాన్ని 2026 వరకూ పొడిగించారు. అప్పటిలోగా లక్ష్యం నెరవేర్చాలి. రాష్ట్రం.. కేంద్రం ఇచ్చే నిధులకు ఇక్కడా కేటాయించి పథకాలను ముందుకు తీసుకుపోవాల్సి ఉంది. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే దాన్నుంచే పశ్చిమ ప్రాంతంలోని అన్ని నియోజకవర్గాలకు తాగునీరు ఇవ్వడానికి వీలుంది. కుళాయిలు వేసినా ఇప్పటి వరకూ సాగర్ జలాలతో నడిచే పథకాలే ఉన్నాయి. వేసవిలో నీటి సమస్య వస్తోంది. అదే వెలిగొండకు నీరు చేరితే చాలావరకూ సమస్య తీరే మార్గం ఉంది. ఏదేమైనా ఇంటింటికీ కుళాయి లక్ష్యాన్ని వచ్చే రెండేళ్లలోనైనా అధిగమించాలని ఆశిద్దాం..

12న బివి రాఘవులు రాక

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశంలోని నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ పనులు ఆపకుండా, త్వరితగతిన నిర్మాణం పూర్తిచేయాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, జిల్లా చేయటానికి వచ్చిన ఆటంకం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, డీకేఎం రఫీ, జి.బాలనాగయ్య, పి.రూబెన్, జవాజి రాజు, కాశయ్య నన్నేసా, శారా పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించం..

(మొదటిపేజీ తరువాయి)

సేవిస్తున్న 80 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తామన్నారు. గత మూడు నెలలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 2,231 మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. మహిళలు, పిల్లలు తిరిగే ప్రదేశాలలో, రోడ్ల పక్కన, చెట్ల క్రింద, వాహనాలలో, ఇతర బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవిస్తున్నా, ప్రజా జీవనానికి భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్నా, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖకు సమాచారం అందించడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ లు డైల్ 100, 112 లను వినియోగించుకోవాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా వుండడానికి నిత్యం నిర్మానుష్యమైన ప్రదేశాలలో, బహిరంగ ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది గస్తీలు నిర్వహిస్తూ వుండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

పిలిచి అవమానించవద్దు

కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి అసహనం

ప్రజాశక్తి-కనిగిరి

మాట్లాడుతున్న జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి

కనిగిరి వ్యవసాయ శాఖ వారు శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు, ఆధునిక యంత్రాలు పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుంది. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డికి వ్యవసాయ శాఖ అధికారుల నుంచి ప్రొటోకాల్ ప్రకారం తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో అధికారులపై ధ్వజమెత్తారు. తనను కార్యక్రమానికి పిలవకపోయినా ఫర్వాలేదు కానీ పిలిచి అవమానించవద్దని ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధి నైన తనకు తగిన గౌరవం దక్కకపోవడం అవమానం కాదని. అది ఎమ్మెల్యే అయిన మీకేనని అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. మీ నాయకులను వేదిక మీద కూర్చోబెట్టుకొని గౌరవించారని, జెడ్పిటిసి అయిన నేను కుర్చీ కూడా తెచ్చుకొని చివర కూర్చోవాల్సిన పరిస్థితిని వ్యవసాయ శాఖ అధికారులు కల్పించడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సమక్షంలో ఇలా సరి కాదని అన్నారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జోక్యం చేసుకొని లేటుగా వచ్చావు గౌరవం గురించి పక్కన పెట్టి రైతుల సమస్యలు, రైతులకు జరిగిన అన్యాయం ఏదైనా ఉంటే మాట్లాడాలని జెడ్పిటిసికి సూచించారు. లేటుగా వచ్చిన ప్రజాప్రతినిధులైన తమకు తగిన గౌరవం కల్పించాలని జెడ్పిటిసి కోరగా ఇకనుంచి జెడ్పిటిసి కోసం పేరుతో కూడిన స్టిక్కర్ వేసిన కుర్చీ ఉంచి గౌరవిస్తారని, తాను మాత్రం జనంలోనే కూర్చొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చురక వేశారు. గత ప్రభుత్వం రాజకీయం చేసి పథకాలు, రాయితీలు అందరికీ అందకుండా చేశారు, తాను అలా చేయనని రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి పాటుపడతానని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ చర్చనీయాంశంగా మారింది.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT BAPATLA, BAPATLA DISTRICT
DISPUTE No. 24 / 2020

Between:
M/s Shriram Chits Pvt Ltd. Repalle Branch Rep by its Legal Manager/G.P.A Holder, ...Disputant
And
Neela Kalyani and others ....Opponents

OP4): Kondaveeti Srinivasa Rao, S/o Sambasiva Rao, Hindu, aged 44 years. Employee, W/as Asst Executive Engineer, RWS Sub Division, Repaile, Bapatia(DT) and R/o D.No.1- 35-23. Malidivari street. Nazarpet. Tenali, Guntur (DT).

Whereas the Plaintiff disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 10,36,213/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 19-11-2024 at O/o District Registrar, Bapatla 10.30 AM. in the Morning. to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 26 day of October 2024.
DEPUTY REGISTRAR OF CHITS, BAPATLA

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. NO: 918/22, 919/22, 920/22
I. A. No: 2956/2014,
IN
O.S. NO: 169/2014

ముప్పా రామాంజనేయులు .... పిటీషనరు

V/s

ముప్పా అంకయ్య మరికొందరు ...రెస్పాండెంట్లు

R7) చెన్నుపాటి సుజాత W/o సురేష్ ,
నార్త్ బజారు, రావినూతల (గ్రామం)
కొరిశపాడు (మండలం), బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలోని ఇంజక్షన్ పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన ముప్పా అంకయ్య చనిపోయిన దరిమిలా మిమ్ములని వారసులుగా చేర్చుటలో అయిన ఆలస్యమును క్షమించమని, మిమ్మల్ని వారసులుగా చేర్చమని కోరుచూ దాఖలు అయిన పిటిషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 25-11-2024న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో పిటిషన్లు మీ పరోక్షముగా తీర్మానింపబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి.

ప్రకటన

నా క్లయింట్ పిట్టు ఏడుకొండలరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 694/1928, 1395/2023ల ద్వారా జరిగినవి. అయితే సదరు ఆస్తికి మేము అనగా కుంచల కోటేశ్వరమ్మ, బాలగంగ, పిట్టు ఏడుకొండలరెడ్డి మాత్రమే ఆస్తి వారసులుగా సదరు హక్కు విడుదల దస్తావేజు నెం. 1395/2023గా హక్కును పిట్టు ఏడుకొండలరెడ్డికి విడుదల చేసియున్నారు. **షెడ్యూలు ఆస్తి వివరాలు** : బాపట్ల జిల్లా, భట్టిప్రోలు సబ్.డి., చెరుకుపల్లి మండలం, ఆళ్ళవారిపాలెం పంచాయితీ, పిట్టువారిపాలెం గ్రామం, డి.నెం. 614/6 రు 410 చ.గ. తూర్పు : పిట్టు వెంకటేశ్వరరెడ్డి దక్షిణం : రోడ్డు, పడమర : పిట్టు కోటిరెడ్డి వారసులు, ఉత్తరం : పిట్టు కొండలరెడ్డి, వెంకట రమణారెడ్డి, పిట్టు ఏడుకొండల రెడ్డి గారు ఎ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో గృహరుణం పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు దినములలోగాను ఈ నాటీసు సంతకం దారుని అడ్రస్ కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్ లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్ నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

రైతులకు కరదీపికలు అందజేస్తున్న అధికారులు

భూసార పరీక్షలు చేయించాలి

ప్రజాశక్తి - బేస్తవారిపేట

రైతులు పంటలు సాగు చేసే ముందుగానే తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వివి. శేషమ్మ తెలిపారు. మండల పరిధిలోని పెద్దవామినేనిపల్లి, సలకలవీడు గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, భూసారా పరీక్షలపై రైతులకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ శేషమ్మ మాట్లాడుతూ భూసార ఫలితాల ఆధారంగా యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. స్థానిక ఎఒ జక్కం మెర్సీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, ఈ క్రాప్ నమోదు, పంటల బీమా గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం కొలుకుల పంచాయతీ పరిధిలోని చెన్నరాయునిపల్లి గ్రామంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో కేన్సర్ వ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంఎల్‌హెచ్‌పి జాస్మిన్ మాట్లాడుతూ నొప్పిలేని గడ్డలు, కొత్తగా పుట్టే గడ్డలు, పుట్టిమచ్చల్లో మార్పులు, అజీర్ణం, తెల్ల బట్ట లక్షణాలు కేన్సర్‌కు కారకాలు అని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్, అంగన్‌వాడీ కార్యకర్త మల్లేశ్వరి, ఎఎన్ఎం పి.వెంకటరమణ, ఆశ వర్కర్ మహిమ కుమారి, ఎల్ఎస్‌డబ్ల్యు సలాం, సాగర్, సార్డ్స్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ జ్యోతి

ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఎం సుబ్బారావు అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జ్యోతి మాట్లాడుతూ ఉల్లాస్ ఓ బహత్తర కార్యక్రమని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక డిజిటల్, లీగల్ అక్షరాస్యత నేర్పుతారన్నారు. ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం విజయవంతానికి తన వంతు కృసి చేస్తానని చెప్పారు. ఎపిఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో డ్వాక్రా గ్రూపుల్లో 658 మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు తెలిపారు. వారికి ఉల్లాస్ కార్యక్రమం ఒక వరమని తెలిపారు. డ్వాక్రా మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయోజన విద్య ఉపసంచాలకులు పాలకీర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉల్లాస్ ప్రతి డ్వాక్రా మహిళ ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి రోజూ రెండు గంటలపాటు చదువు నేర్పనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సురేఖ, వయోజన విద్య డివిజనల్ పర్యవేక్షకులు టి.పోతురాజు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో స్నానానికి దిగి విద్యార్థి మృతి

ప్రజాశక్తి- ఇంకొల్లు

మృతిచెందిన వరుణ్ తేజ

చెరువులో స్నానానికి దిగి ఈత రాక నీటి మునిగిన ఘటనలో ఓ విద్యార్థి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని దుద్దుకూరులో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. వరణ్ తేజ్ (14) అనే విద్యార్థి స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతూ బీసీ బాలుర వసతి గహంలో ఉంటున్నాడు. రోజులాగే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాల ముగించుకొని హాస్టల్‌కు వచ్చాడు. అనంతరం మరో ముగ్గురు విద్యార్థులతో కలిసి స్నానం చేసేందుకు సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. వరుణ్ తేజ్ ఒక్కడే స్నానం చేసేందుకు చెరువులో కి దిగాడు. చెరువులో లోతు ఎక్కువగా ఉండటంలో నీటి మునిగి ఊపిరి ఆడక చనిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి చెప్పారు. దీంతో హాస్టల్ సిబ్బంది, స్థానికులు చెరువు వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థి మతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీశారు. పోస్టు మార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వరణ్‌తేజ మృతి పట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ విచారం వ్యక్తంచేశారు.

పడి భజనలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా దంపతులు

ఘనంగా అయ్యప్ప పడిభజన

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో శుక్రవారం అయ్యప్ప పడి భజన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, వెంకటేశ్వర్లు, సుధాకర్ దంపతులు, గోల్డెన్ గ్రానైట్స్ జనరల్ మేనేజర్ ఎ. గిరిబాబు అరుణ్ కుమారి దంపతులు, అయ్యప్ప, భవాని, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని గంటావానిపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతతం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. కేన్సర్ వ్యాధినివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.రమేష్ బాబు, మలేరియా సూపర్ వైజర్ కందుల ఇశ్రాయేలు, కొర్రపోలు సూపర్ వైజర్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారమూ ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి బాల గురవమ్మ పాల్గొన్నారు.

చీమకుర్తిలో అన్నదానం

ప్రజాశక్తి-చీమకుర్తి : చీమకుర్తిలోని సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం భారీ అన్నదానం నిర్వహించారు. తొలుత కనకదుర్గ అమ్మవారి కలశ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవానీ, అయ్యప్ప, శివ స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు చుంచు శ్రీనివాసరావు దంపతులు, భవాని గురుస్వాములు సూది వెంకటరావు, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, రమణయ్య, శేషారెడ్డి, కోటేశ్వరశర్మ, రాఘవేంద్ర శర్మ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దామచర్ల సత్య

వివాహ వేడుకల్లో దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గోగినేనివారిపాలెం గ్రామంలో వీరమోను సుబ్బారావు, కోటమ్మ దంపతుల కుమారుడి వివాహవేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెదబాబు, సర్పంచి కోటిపాటి లక్ష్మీనరుసు, చింతల వెంకటరావు, బొద్దులూరి మోహన్‌రావు, పోకూరి సుధాకర్‌రావు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

11న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఈనెల 11న నెల్లూరులోని ఎల్‌ఐసి డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదానికి సహకరించాలని ఎల్ఐసిఐ ఎఒఐ నాయకులు కోరారు. శింగరాయకొండ ఎల్‌ఐసి బ్రాంచి మేనేజర్ యలమందయ్యను శుక్రవారం కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. ధర్నాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఒఐ సంఘం అధ్యక్షుడు బెజవాడ శివయ్య, చిన్న మాలాద్రి, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జివిఆర్ పార్టీలో..
కొనసాగుతున్న ఐటి తనిఖీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని జివిఆర్ ఫ్యాక్టరీలో మూడో రోజు శుక్రవారమూ ఐటి సోదాలు కొనసాగాయి. బుధవారం నుంచి ఐటి అధికారులు ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఐటి అధికారులు ఫ్యాక్టరీలోనే ఉండి ప్రతి బిల్లును పరిశీలిస్తున్నారు. వచ్చిన బిల్లులను ఇక్కడి నుంచి వెళ్లిన సరుకులకు సంబంధించిన బిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

కొండపి ఎస్సి కాలనీలో కీర్తి ,అనిల్ వివాహ వివాహ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, సిఐ సోమశేఖర్, నాయకులు వసంతరావు, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, నన్నూరి సుబ్బరామయ్య, దేపూరి సుబ్బారావు, రవికుమార్, మునగల జాన్ పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న కంటైనర్

గోవులను తరలిస్తున్న కంటైనర్ స్వాధీనం

ప్రజాశక్తి - బేస్తవారిపేట

కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి అనంతపురానికి అక్రమంగా తరలిస్తున్న గోవుల కంటైనర్, గోవులను తరలిస్తున్న నిందితులను బేస్తవారిపేట పోలీసులు గురువారం అర్ధరాత్రి స్వాధీనం చేసున్నారు. అందిన వివరాల ప్రకారం.. హనుమాన్ జంక్షన్ నుంచి కంటైనర్‌ను తరలిస్తున్న స్థానిక బిజెపి నాయకులకు సమాచారం అందింది. దీంతో బిజెపి నాయకుడు భాస్కర్ ఆధ్వర్యంలో మరికొంత మంది కలిసి చింతలపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కంటైనర్‌ను అడ్డుకున్నారు.అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నారు. గోవులను తరలిస్తున్న కంటైనర్ డ్రైవర్, క్లీనర్, మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గోవులను కంభం మార్కెట్ యార్డుకు తరలించారు.అనంతరం గోసాలకు తరలించినట్లు సమాచారం. బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- కంభం రూరల్

మండల కేంద్రమైన కంభంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఊస శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 10 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలులో మద్యం బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని శుక్రవారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 21 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాజు తెలిపారు.

పూరిగుడిసె దగ్ధం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

విద్యుత్ షాత్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగిన ఘటనలో ఓ పూరి గుడిసె దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని కొమరోలు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పిరికిటి పెద్దవీరయ్య కుటుంబ సభ్యులు కూలిపనులకు వెళ్లారు. ఆ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో పూరిగుడిసె పూర్తిగా కాలిపోయింది. నిత్యావసర సరుకులు, గేదెల కొనుగోలు కోసం దాచుకున్న రూ. రెండు లక్షల నగదు పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు పెద్దవీరయ్య వాపోయాడు.

గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి - గిద్దలూరు

సబ్సిడీ గ్యాస్ కోసం ఇకెవైసిని గ్యాస్ వినియోగదారుల ఇంటి వద్దనే చేయాలని తహశీల్దారు ఆంజనేయరెడ్డి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. స్థానిక క్లబ్ రోడ్డులోని శ్రీ రామా భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దారు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ఇంటి వద్దనే ఇకెవైసి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్, విఆర్ఒ నాగేంద్ర, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆయుష్మాన్'తో వృద్ధులకు వైద్య ప్రయోజనాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రతి ఇంట 70 ఏళ్ళు నిండిన వృద్ధ పౌరుల ఆరోగ్య సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. మెరుగైన వైద్యం అందించడానికి ప్రణాళిక రూపొందించింది. దానిలో భాగంగా రూ.5లక్షల హెల్త్ కవరేజీ ప్రకటించింది. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఈ ప్రత్యేక సేవను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆ పథకంలో ఇప్పటికే ప్రతి కుటుంబానికి రూ.5లక్షల ఆరోగ్య భీమా కవరేజీ ఉంది. ఇప్పుడు ఆయా కుటుంబాల్లోని 70 ఏళ్ల దాటిన పెద్దలకు రూ.5లక్షలు ప్రకటించింది. ఈ సేవలు పొందటానికి సీనియర్ సిటిజన్లు ఆయుష్మాన్ భారత్ వయో వందన కార్డు పొందాల్సి ఉంటుంది. ఈ కింద తెలిపిన సులువైన పద్ధతుల ద్వారా కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా 70ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులే. 70 ఏళ్ల నిండిన తర్వాత అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కొత్త పథకం ద్వారా వారందరూ కవరేజీ ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందవచ్చు. రూ.5 లక్షల విలువైన వైద్యం ఆయా ఆస్పత్రుల్లో అందజేస్తారు. ఆయుష్మాన్ భారత్ వయో వందన కార్డు కోసం ఈ కింద తెలిపిన పద్ధతుల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మొబైల్ యాప్లో ఇలా కార్డు పొందవచ్చు

మొబైల్ యాప్ లేదా ఆన్ లైన్ పోర్టల్‌ను ఉపయోగింగించి కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. లబ్ధిదారుడిగా లాగిన్ అవ్వాలి. మొబైల్ నంబర్ ఎంటర్ చేసి, క్యాప్చా కోడ్ (సాంగ్స్) చేయాలి. ఆధార్ నంబరు, ఇతర వివరాలను పూర్తి చేయాలి. పిన్ కోడ్, కుటుంబ సమాచారం, అవసరమైన వివరాలను ఎంటర్ చేయాలి.
దీంతో మీరు దరఖాస్తు చేసుకోవడం పూర్తవుతుంది. దాన్ని ఆమోదించిన తర్వాత ఆయుష్మాన్ వయో వందన కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలి.

వెబ్‌సైట్లో ఇలా నమోదు చేసు కోవచ్చు

ముందుగా బెనిఫిషరీ ఎన్‌హెచ్‌ఎఇన్ వెబ్ సైట్‌ను సంప్రదించాలి. మొబైల్ నంబర్, క్యాప్చాను ఉపయోగించి లాగిన్ అవ్వాలి. 70ఏళ్ల పైబడిన వారికోసం సీనియర్ సిటిజన్‌ఎన్ రోల్ మెంట్ ఎంపికపై క్లిక్ చేయాలి. ఆధార్ నంబరు, ఇతర వివరాలను నమోదు చేయాలి. దరఖాస్తును సమర్పించి ఆమోదం అనంతరం 15 నిమిషాల్లో కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ ఆధారిత ఇకెవైసి మాత్రమే అవసరమవుతుంది. సీనియర్ సిటిజన్లు ఏ విధమైన ఇబ్బంది లేకుండా కార్డును డౌన్ లోడ్ చేసుకునే వీలుంది.

నివాళులర్పించిన శాసన సభ్యులు నక్కా ఆనందబాబు

మద్దూరి చిత్రపటానికి ఘన నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని పోతర్లంక గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దూరి సుబ్బారావు (75) రెండు రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి శాసన సభ్యులు సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉద్యోగులకు సత్కారం

వ్యవసాయ సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - అమృతలూరు

వ్యవసాయ శాఖలో పని చేసి పదోన్నతి పొందిన అవ్వరు మహేష్, బుడ్డా మణికంఠను వ్యవసాయశాఖ సిబ్బంది, ఎఒ వి లోకేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఎఇఒగా పని చేసిన అవ్వారు మహేష్ వ్యవసాయ అధికారిగా, ప్యాపర్రు విఎఎగా పనిచేసిన బుడ్డా మణికంఠ ఎఇఒగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. కార్ర్యమంలో ప్యాపార్రు సర్పంచ్ జి హేమ చంద్ర శ్రీనివాస్, గ్రామ పెద్దలు అచ్చున వేంకటేశ్వర రావు, వన్నా బెనర్జీ పాల్గొన్నారు.

వర్మీ కంపోస్ట్ యూనిట్ పరిశీలిస్తున్న విద్యార్థినిలు

వ్యవసాయ క్షేత్ర సందర్శన

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు వ్యవసాయపై అవగాహన పెంచుకునేందుకు స్థానిక వ్యవసాయ కళాశాల క్షేత్ర సందర్శన ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి నాగమణి తెలిపారు. విద్యార్థినులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అవగాహన కోసం వర్మి కంపోస్ట్ తయారీ, కల్టివేషన్ యూనిట్, ఉద్యాన ఔషధ మొక్కల ఉద్యానవనాన్ని సందర్శించినట్లు తెలిపారు. పుట్టగొడుగుల పెంపకం, వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపల్ బి నాగమణి తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం, గౌరీ, సుశీల వత్తి, వెంకటలక్ష్మి, కెవి వసంత, ఎం నైమిశా, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.ద

12న మండల సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న మంగళవారం జరుగుతుందని ఎంపిడిఒ ఎస్‌వి రమణ తెలిపారు. ఎంపీపీ డివి లలిత కుమారి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

మంజులాదేవి కష్టానికి ఫలితమే డాక్టరేట్

ప్రజాశక్తి - చీరాల

కష్టం ఫలితంగానే సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తూన్న గారపాటి మంజుల దేవికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్‌తో గౌరవించిందని పలువురు పేర్కొన్నారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మంజులదేవిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అర్థశాస్త్రం కఠిన తరమైనప్పటికీ విద్యార్థులను తీర్చేదిద్దటంలోనూ, డాక్టరేట్ పొందటంలో మంజుల దేవి చూపిన ప్రతిభ అసమానమైనదని కొనియాడారు. ఆమె సోదరుడు గారపాటి పుష్పరాజు ప్రోత్సాహం ఎంతో అభినందనీయం అన్నారు. అనంతరం ఆమెను సన్మానించారు. సన్మాన గ్రహీత గారపాటి మంజుల దేవిని పలువురు అభినందించారు. కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పులగూర జయశీలరావు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు, ప్రేమా నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ ఐ బాబురావు, సుభాషిని, రిటైర్డ్ పిడి విద్యాసాగర్, కరస్పాండెంట్ నూకతోటి సదానందరావు పాల్గొన్నారు.

డాక్టర్ మంజులను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

సూర్యలంక బీచ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి - బాపట్ల

కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు రూరల్ సిఐ కె గంగాధర్ తెలిపారు. సూర్యలంక తీరంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా తీరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం 30మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శని, ఆదివారాల్లో పర్యటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున 70మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు, సూర్యలంకలో గట్టి భద్రతా చర్యలు చేపడతామని అన్నారు. సూర్యలంక తీరం వద్ద ఏ విధమైన వివాదాలు జరిగినా ఉపేక్షించేది లేదని అన్నారు. సూర్యలంక తీరంలో పర్యాటకులు స్నానాలు ఆచరించే సమయంలో లోతుకు వెళ్లకుండా పర్యవేక్షించేందుకు రెండు బోట్లలో 15మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. తీరంలో ఎప్పటికప్పుడు రెండు మరబోట్లు పహారా నిర్వహిస్తాయని అన్నారు. కార్తీక పౌర్ణమి రోజున 1.50 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని అన్నారు. అందుకు తగ్గట్టు ఎస్పీ సూచనల మేరకు, బాపట్ల డిఎస్పి పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపడతామని అన్నారు. యువకులు మద్యం సేవించి బీచ్‌కు వచ్చిన, రహదారుల వెంట బహిరంగంగా మద్యం సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. హెూటళ్ళు, రెస్టారెంట్లలో మద్యం సేవించేం దుకు అనుమతి లేదని అన్నారు. కార్తీక పౌర్ణమికి హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, రేపల్లె, చీరాల, ఒంగోలు నుండి సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే పర్యాటకుల వాహనాలు దారి మళ్ళించేందుకు బాపట్ల పట్టణం నుండి రూట్ మ్యాప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇచ్చిన రూట్ మ్యాప్ ఆధారంగా వాహనాలు ఆయామార్గాల్లో ప్రయాణించాలని అన్నారు.

బాపట్ల రూరల్ సీఐ గంగాధర్

ఈపురుపాలెం ఎస్ఐగా చంద్రశేఖర్

ప్రజాశక్తి - చీరాల

మండలం రూరల్ పోలీస్ స్టేషన్ ఈపురుపాలెం ఎస్ఐగా చంద్రశేఖర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన శివ కుమార్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్సైగా చంద్రశేఖర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను నిత్యం పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తాను అన్నారు. పేకాట, కోడి పందేలు వంటి జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఎస్సైగా చంద్రశేఖర్

డీఎస్పీగా మహమ్మద్ మోయిన్

ప్రజాశక్తి - చీరాల

నూతన డీఎస్పీగా మహమ్మద్ మోయిన్ ఉద్యోగ బాధ్యతలు శనివారం చేపట్టనున్నారు. గతంలో ఇంచార్జి డీఎస్పీగా విధులు నిర్వహించిన జగదీష్ నాయక్ బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో రెగ్యులర్ డిఎస్పీగా మహమ్మద్ మోయిన్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నారు.

డిఎస్పీ మహమ్మద్ మోయిన్

మినుమును పరిశీలిస్తున్న ఆర్ వెంకటేశ్వరరావు

లంక గ్రామాలో పంటల పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండల ఎఒ ఆర్ వెంకటేశ్వర్రావు మండలంలోని లంక గ్రామాల్లో మినప పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులు వివరించారు. పూత పింద కాగా కాశి కాగా ఏపుగా పంటలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇక వర్షాలు తక్కువగా ఉంటే ఒక ఎకరానికి 7 నుండి 8 కింటాళ్లు దిగుబడి రావచ్చని అన్నారు.

మాట్లాడుతున్న శివన్నారాయణ

'టిడిపి, జనసేన మధ్య విభేదాల్లేవు'

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి, జనసేన మధ్య విభేదాల్లేవని జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి మధ్య విభేదాలు ఉన్నాయని వచ్చిన వదంతుల్లో నిజం లేదన్నారు. సూర్యలంకలో ఫ్లెక్సీల వివాదంపై ఆయన మాట్లాడారు. ఈనెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యలంకలో పర్యాటకులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి 5
శనివారం 9 నవంబర్ 2024

అవినీతిని ఎండగడతాం..

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకే నాపై కేసులు పెట్టారు..
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని ఎండగట్టడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారితో సంబంధం లేకుండా కేంద్రం నుంచి వచ్చిన నిధులతో గ్రామాల్లో ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. అవసరం లేని చోట నాణ్యత లేని, నాసిరకం పనులు అధికంగా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అందుకే మీడియా ద్వారా నియోజకవర్గంలోని అవినీతిని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు నెలల కాలంలో మట్టి, రేషన్ బియ్యం, ఇసుక, మద్యం యథేచ్ఛగా తరలుతోందన్నారు. రాజధాని దగ్గర్లో గుంటూరు, చిలకలూరిపేటలో బహిరంగంగానే పేకాట క్లబ్‌లు నడుస్తున్నాయన్నారు. వీటిపై ఒక ఎమ్మెల్యేగా తాను ప్రశ్నించడం నేరమా.? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ తనపైనే కేసులు పెట్టారన్నారు. తాను పెట్టిన మెసేజ్‌కు కొందరు కింద, పైన ట్యాగ్ చేసి వారి ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ హీనాతిహీనంగా పోస్టులు పెట్టడం భావ్యమా.? అని ప్రశ్నించారు. ఇదంతా పోలీస్ వాళ్లకు కనిపించడం లేదా.? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న పార్టీ వారు పెడితే పట్టించుకోరా.? అని నిలదీశారు. ప్రతి ఒక్కరికీ కుటుంబాలు ఉంటాయన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. పోలీసులు కూడా అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీకి మధ్య బేధం చూపుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. తొందర్లోనే పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. తాను యర్రగొండపాలెం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. నియోజకవర్గానికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. అలాగే అధికార పార్టీ చేసే అవినీతిని ఎప్పటికప్పుడు అంటగడతానన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జబీవుల్లా పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

వైసిపి డిమాండ్

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో తొలగించిన పారిశుధ్య కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు .ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 125 మంది కార్మికుల్ని పనిలో నుంచి తొలగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కరోనా కాలంలో 75 మంది కార్మికులు ప్రాణాలొడ్డి విధులు నిర్వహించారని గుర్తుచేశారు. ఆప్కాస్‌లో మరో 50 మంది కార్మికులు ఎప్పటినుంచో పని చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి కార్మికులను విధుల నుంచి తొలగించడం దారుణమని విమర్శించారు. చాలీచాలని జీతాలతో కార్మికులు కుటుంబాలు పోషించుకుంటున్నారని గుర్తు చేశారు. కార్మికుల కుటుంబాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్మికులు చేస్తున్న పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విధుల్లో నుంచి తొలగించిన కార్మికుల్ని వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేసే పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

10, 11 తేదీల్లో ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 10, 11 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నెల 10న ఉదయం 8 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు దర్శిలో టిటిడి కళ్యాణ మండపం శంకుస్థాపన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మితో కలసి ఎంపి మాగుంట పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ నెల 11న ఉదయం 7.30 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో రామ్ నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి నిర్వహించే పార్వతి పరమేశ్వరుల దర్బార్ సేవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు ఒంగోలు సెయింట్ థెరిసా చర్చి ఎదురుగా ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలు సంతపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి నిర్వహించే పార్వతీపరమేశ్వరుల కళ్యాణంలో పాల్గొంటారు.

స్క్రీనింగ్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కృష్ణా గుంటూరు, తూర్పుగోదావరి ఎమ్మెల్సీ ఎన్నికలకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉండటంతో ఈనెల 10న జరగాల్సిన జిల్లాలో డిఎస్‌సి రెసిడెన్షియల్ కోచింగ్ స్క్రీనింగ్ పరీక్షను వాయిదా వేసినట్లు సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. తదుపరి స్క్రీనింగ్ పరీక్ష తేదీని మరలా తెలియజేస్తామని, ఈ విషయాన్ని ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు గమనించాలని కోరారు.

18 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు గడువు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 18వ తేది వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించవచ్చునని మండల విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు కలిపి రూ. 125లు, మూడు సబ్జెక్టుల కంటే తక్కువగా ఉంటే రూ. 110లు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలన్నారు. ఈనెల 19వ తేది నుంచి 25వ తేది వరకు రూ. 50లు, 26వ తేది నుంచి డిసెంబర్ 3వ తేది వరకు రూ. 200లు, డిసెంబర్ 4వ తేది నుంచి 10వ తేది వరకు రూ. 500లు అపరాధ రుసుంతో ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే వయస్సు మినహాయింపు కోసం రూ. 300లు సిఎఫ్ఎంఎస్ చలానా రూపంలో చెల్లించాలన్నారు. కావున విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలని ఆయన కోరారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం టిడిపి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మాబు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పలువురికి సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐ ఎం.శ్రీనివాసరావు

హెచ్ఐవి పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఒంగోలు

హెచ్ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని.. అంటించుకొనే వ్యాధి అని, ఈ వ్యాధి పట్ల అందరికీ అవగాహన అవసరమని టూటౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, గ్రో స్వచ్ఛంద హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కె.పీర్‌బాషా అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహిళా పోలీసులకు, స్థానిక పోలీసులకు హెచ్ఐవి పట్ల అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సచివాలయాల పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలను తీసుకెళ్లి.. ఎవరూ హెచ్ఐవి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బి.వి.సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కోసం జాతీయ ఎయిడ్స్ టోల్ ఫ్రీ 1097 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కె పీర్‌బాషా, ఏఎస్ఐ మాధవి, స్టేషన్ రైటర్ వెంకట్రావు, ఏ.ఎన్.ఎం డి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

యూనిఫాం ధరించలేదని..

విద్యార్థులను చితకబాదిన టీచర్

ప్రజాశక్తి-గిద్దలూరు

విద్యార్థి ఒంటిపై కమిలిన చర్మం, పాఠశాల బయట నిలబడిన విద్యార్థులు

పాఠశాలకు స్కూల్ యూనిఫారం ధరించకుండా వచ్చారనే నెపంతో విద్యార్థులను టీచర్ చితకబాదిన సంఘటన గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. విద్యార్థులు అందించిన సమాచారం మేరకు.. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదోతరగతి చదువుతున్న పది మంది విద్యార్థులు శుక్రవారం స్కూల్ యూనిఫారం ధరించకుండా పాఠశాలకు వచ్చారు. స్కూల్ యూనిఫారం ధరించకుండా వచ్చిన విద్యార్థులను చూసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఒక్కసారిగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను వాతలు పడేలా కొట్టారు. అంతటితో ఆగకుండా వారిని శుక్రవారం ఉదయం జరిగిన ఫాంప్-2 పరీక్షలు కూడా రాయనివ్వకుండా పాఠశాల గేట్ బయట ఎండలో నిలబెట్టారు. వారు ఎంత బతిమిలాడినప్పటికీ కూడా వారికి పరీక్ష రాసే అవకాశం ఇవ్వలేదు. విషయం తెలుసుకున్న విలేకరులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూరాధని వివరణ అడుగగా పిల్లలను క్రమశిక్షణలో పెట్టడానికి మాత్రమే కొట్టానని సమాధానమిచ్చారు. ఈ ఘటనపై డిఇఒ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఎంఈఓ, డీవైఈఓల ద్వారా పూర్తి విచారణ చేయించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రిని శాలువాతో సత్కరిస్తున్న హెచ్ఎం

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

మంత్రికి విన్నవించిన కామేపల్లి పాఠశాల హెచ్ఎం

ప్రజాశక్తి-జరుగుమల్లి

పాఠశాల అభివృద్ధికి సహకరించాలని జరుగుమల్లి మండలం, కామేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామిని కోరారు. తూర్పునాయుడుపాలెంలో మంత్రిని మర్యాదపూర్వ కంగా కలిసి.. శాలువా కప్పి.. సత్కరించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని చెప్పారు.

ఇదేం రోడ్డు బాబోయ్..?

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు-చెన్నంపల్లికి గతంలో టీడీపీ ప్రభుత్వ హయంలో నిధులు కేటాయించి పంచాయతీ రాజ్ రోడ్డును ఆర్అండ్‌బీ రోడ్డుగా మార్చారు. 70 ఏళ్లుగా రోడ్డు లేక పడుతున్న ఇబ్బందులను చూసి అప్పటి టీడీపీ ప్రభుత్వం చాపల మడుగు నుంచి చెన్నంపల్లికి మూడు కిలోమీటర్లు, త్రిపు రాంతకం మండలం మిట్టపాలెం నుంచి చెన్నంపల్లి సమీ పంలోని పొలాల వరకు ఆరు కిలోమీటర్లు రోడ్డు పనులు చేపట్టింది. మొత్తం తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు మధ్యలో నిధుల కొరతతో మూడు కిలోమీటర్లు నిలిచిపోయింది. దీంతో నిత్యం త్రిపురాంతకం, పుల్లలచెరువు వెళ్లే ప్రయా ణికులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మూడు కిలోమీటర్లు రోడ్డు వేయకపోవడంతో వర్షం పడినప్పుడు ఈ రోడ్డు బురదతో మాగాణి పొలాన్ని తలపిస్తోంది. దీంతో మూడు కిలోమీటర్లు ప్రయాణం చేయలేక వాహన దారులు యగొండపాలెం మీదుగా 30 కిలోమీటర్లు ప్రయాణించి అవతలి గ్రామాలకు చేరుకుంటున్నారు.

అధ్వానంగా ఉన్న రహదారి

ప్రయాణం నరకయాతనే..

మండలంలోని ముటుకుల-గుట్లపల్లి, గంగవరం-పుల్లలచెరువు, రంగనపాలెం-కుందంపల్లి, మానేపల్లి-అయ్యగానిపల్లె, ముటుకుల-రెంటపల్లి, ముటుకుల-పుల్లలచెరువు, చాపలమడుగు-సికొత్తపల్లి రోడ్లల్లో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు. ఏళ్లుగా మరమత్తులకు నోచుకోవడం లేదు.

పాఠశాల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక జెడ్‌పి హై స్కూలును ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు భత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డుల్లో పొంతన లేకపోవడం, సరైన రికార్డుల విధానం లేకపోవడంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హై స్కూలులో తొలుత విద్యార్థులను వివిధ ప్రశ్నలు అడిగి పాఠ్యాంశాలు చదవాలని కోరారు. సరిగ్గా చదవలేని స్థితిలో ఉండడంతో హెచ్‌ఎంలను పిలిచి వివరణ కోరారు. ప్రతి విషయానికి హెచ్‌ఎం శ్రీనివాసరావు తనకేమీ తెలియదని, తాను చూడలేదని సమాధానం తప్పసరైన వివరణ ఆమెకు చెప్పలేకపోయారు. లెక్కలు, ఇంగ్లీషు సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నించి పాఠ్యాంశాలు చదవాలన్న వారు చదవలేకపోవడం సరైన విధానం రాయలేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల్లో మధ్యాహ్న భోజనం స్టాకు రిజిస్టర్లు, స్టాకున్న గది పరిశీలించారు. స్టాకు గదిలో పాటించవలసిన నిబంధనలు పాటించకపోవడంతో హెచ్‌ఎం పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి ఇంకొల్లులో జరుగుతున్న పనితీరు విధానంను ఆయనకు తెలియజేశారు. రికార్డులు అనేక చోట్ల వైట్నరు వాడటంతో దీనిపై వైట్నర్ వాడకూడదని తమకు తెలుసా? తెలియదా? రికార్డుల్లో వైట్నర్ ఎందుకు వాడారని ప్రశ్నించడంతో తమకేమీ తెలియదని హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆమెకు తెలిపారు. అనంతరం హాజరు పట్టి ఇతర రికార్డులను పరిశీలించారు. తప్పులు, తడకగా ఉండడంతో జెడ్‌పి హై స్కూలులో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రికార్డులను పరిశీలించారు. హై స్కూలులో జరుగుతున్న తతంగంను ఎంఇఒలు డిఇఓగాని పట్టించుకోకపోవడంతో పరిస్థితి అర్థమవుతుందని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులకు పలువురికి మెమోరీ ఇవ్వాలని ఎంపిడిఒ ఘట్టా శ్రీనివాసరావును ఆదేశించారు. హై స్కూలులో నిర్వహిస్తున్న కాలేజీలో సిబ్బంది లేకపోవడంతో ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు ఏ విధంగా విద్యాబోధన జరుగుతుందని అన్నారు. వారానికి మూడు రోజులు మాత్రమే ఇక్కడ కాలేజీ సిబ్బంది ఉంటారని, తోటి ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. నిరంతర ఉపాధ్యాయులు లేరని తెలిపారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఇంకొల్లు హెచ్‌ఎం కార్యాలయంలో రెండు గంటలకుపైగా రికార్డులు పరిశీలించారు. రికార్డులు పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా సిబ్బంది అమరావతి రాజధాని వచ్చి కమిషనర్ వివరణ ఇచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జెడ్‌పి హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో రాత్రివేళ లైటింగ్ లేకపోవడంతో మందు బాబులు బ్రాందీ సీసాలు వేస్తున్నారని కమిషన్ మెంబర్ పద్మావతి పోలీసులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పక్కనున్న ఈ తతంగం ఎందువల్ల పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జిల్లా అడిషనల్ ఎస్పీకి ఫోనులో తెలిపారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి జడ్జి నీలిమ వంశీలత, సిడిపిఓ ఝాన్సీ, సెక్టార్ సూపర్వైజర్ వాణి పాల్గొన్నారు.

జెడ్‌పి హై స్కూల్ రికార్డులు పరిశీలిస్తున్న పద్మావతి

బధిరుడిపై కర్రలతో దాడి

నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి - బాపట్ల

ఇంటి ముందు మల, మూత్ర విసర్జన చేశాడని ఓ మూగ, చెవిటి (బధిరుడి)పై కర్రలతో దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని కంకటపాలెంలో గురువారం జరిగిందని రూరల్ సిఐ కె గంగాధరరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన చెవిటి మూగవాడైన సన్నీ గురువారం సాయంత్రం మంచినీటి కోసం డబ్బా తీసుకుని సైకిల్‌పై వాటర్ ట్యాంకు వద్దకు వెళ్లాడు. కొద్దిసేపటికి అక్కడికి చేరుకున్న అదే గ్రామానికి చెందిన యార్లగడ్డ నాగయ్య, నాగయ్య భార్య యార్లగడ్డ హిమబిందు, నాగయ్య కుమారుడు అరవింద్ కలిసి తమ ఇంటి ముందు మలమూత్ర విసర్జన చేస్తావాని సన్నీపై కర్రలతో దాడి చేశారు. గ్రామానికి చెందిన దాసరి కిరణ్ కుమార్, సన్నీపై దాడి చేసిన విషయాన్ని సన్నీ అమ్మమ్మ వేముల పరిసమ్మకు చెప్పాడు. దీంతో పరిసమ్మ ఆమె మనవడు కరుణాకర్ వెళ్లి సన్నీపై ఎందుకు దాడి చేశారని అడిగిన వారిని కులం పేరుతో దూషిస్తూ అసభ్యకరంగా బూతులు తిట్టి తమను తమతో వచ్చిన తమ మనవడు కరుణాకర్‌ను చేతులతో కర్రలతో కొట్టినట్లు పరిసమ్మ తమ మనవడితో కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిఐ కె గంగాధరరావు

నాటు సారా తయారీ స్థావరంపై దాడులు

ప్రజాశక్తి - నిజాంపట్నం

నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించామని నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు మండలంలోని అధవల గ్రామ పరిసర ప్రాంతాల్లో తమ సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నాటు సారా తయారీకి ఉంచిన 1500 లీటర్ల బెల్లపు ఊటతో పాటు రెండు నాటుసారా బట్టీలను ధ్వంసం చేశామని చెప్పారు. నాటు సారా తాగడం ఆరోగ్యానికి హానికరమని, అందుచేత ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. నాటు సారాని తయారు చేసి అమ్మే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారా తయారీ, అమ్మకాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే తమ సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని అన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్, కానిస్టేబుల్స్ కె వెంకట రమణ, పి శ్రీనివాసరెడ్డి, కె శ్రీనివాసరెడ్డి, స్టేషన్ డ్రైవర్ పి భాస్కర్ పాల్గొన్నారు.

నాటుసారా తయారీ ఊట ధ్వంసం చేసిన పోలీసులు

బ్రహ్మంగారి మఠంకు ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ డిపో నుండి బ్రహ్మంగారి మఠంనకు నూతన ఎక్స్‌ప్రెస్ సర్వీసు నేడు ప్రారంభించినట్లు డిఎం బెల్లం రామమోహనరావు తెలిపారు. పరిసర గ్రామ ప్రయాణికులు ఈ సర్వీసును వినియోగించుకోవాలని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతిపాదనలతో ఈ నూతన సర్వీసును ప్రారంభించామని అన్నారు. ఈ నూతన ఎక్స్‌ప్రెస్ అద్దంకిలో ఉదయం 5.30గంటలకు బయలుదేరి 11 గంటలకు బ్రహ్మంగారిమఠం చేరుతుందని అన్నారు. తిరిగి 12 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:45 నిమిషాలకు అద్దంకి చేరుకుంటుందన్నారు. నూతన ఎక్స్‌ప్రెస్ అద్దంకి నుండి దర్శి, పొదిలి, కంభం, కొమరోలు, పోరుమామిళ్ల మీదుగా బ్రహ్మంగారి మఠం చేరుకుంటుందని తెలిపారు. తిరిగి కంభం, పొదిలి, దర్శి, అద్దంకి, పోరుమామిళ్ల, కొమరోలు మీదుగా అద్దంకి చేరుకుంటుందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని పాంచాలవరం గ్రామానికి చెందిన లాం సరళ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్‌ఒసి) చికిత్స కోసం బిల్‌ను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ను కోరారు. ఎంఎల్‌ఏ సిఫార్సుతో సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.3లక్షలను చెక్కు రూపంలో సరళ కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న పేదలకు సిఎం సహాయ నిధి వరం వంటిదని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఐదేళ్లలో పేదల సంక్షేమం, అభివృద్ధి వదిలేశారని వైసిపిపై ఆరోపణలు చేశారు. ప్రభుత్వం ప్రజల భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. కృతనిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు.

మెట్టగౌడపాలెంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని బలుసులపాలెం పంచాయతీ మెట్టగౌడపాలెంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో తహశీల్దారు సిహెచ్ పద్మావతి, తెలుగుదేశం నాయకులు ఎంఆర్‌కె మూర్తి, దివి రాంబాబు, మల్లాది రామకృష్ణ, సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి, కొనకాల రవి కిరణ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనకాల నాగ మల్లేశ్వరి, కొనకాల రవి కిరణ్ రూ.50116 కమిటీ సభ్యు లకు అందజేశారు. పురోహితులు స్వర్ణ శ్రీనివాస శర్మ అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పేరమ్ శంకర్ బాబు, శివ మాతయ్య, దేవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హుండీలో నగదు లెక్కస్తున్న భక్తులు

ప్రసన్నాంజనేయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు శుక్రవారం హుండీల లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి భక్తులు సమర్పించిన అన్ని హుండీల నగదును భక్తులు స్వచ్ఛందంగా లెక్కింపులో పాల్గొన్నారు. స్వామివారికి రూ.37,41,594 హుండీలలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆదాయం చేకూరిందని, దేవస్థానం కమిషనర్, కార్య నిర్వహణ అధికారి ఎం తిమ్మనాయుడు పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు జరిగిందని తెలిపారు.

మిద్దెబోయినకు పుట్టంరాజు కళా పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

ఆంజనేయరాజు

అభినవ 'బండారు', అభినయ 'హరిశ్చంద్ర'గా ప్రసిద్ధులైన మిద్దెబోయిన ఆంజనేయరాజుకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ కళాపురస్కారాన్ని అందజేసున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ నెల 10న మారంవారి సేవాసదన్‌లో సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకర దత్తు అధ్యక్షతన సభ జరుగుతుందని తెలిపారు. పురస్కారం క్రింద రూ.వేల, పట్టు వస్త్రాలు, జ్ఞాపిక అందచేసి ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ కళాపురస్కారాలు అందుకున్న ప్రముఖులు పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి, తనికెళ్ల భరణి, కాజా వెంకట సుబ్రహ్మణ్యం, వారణాసి రఘురామశర్మ, స్వర్ణ సుబ్బారావు ఉన్నారు.

సభ్యత్వ నమోదులో టిడిపి నాయకులు

టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - నిజాంపట్నం

మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నంలోని నర్రా సుబ్బయ్య నివాసంలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తకు, వారి కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలిపారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.లక్ష, సాధారణ సభ్యత్వానికి రూ.100 చెల్లించాలని అన్నారు. గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచారని చెప్పారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులకు తక్షణ సహాయం రూ.10 వేలు అందిస్తారన్నారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను వివరించాలిన కోరారు. పథకాలు ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు గంగ రాజు, పోలీరాజు, కాంతారావు, వంశీ, మణి, మోహన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
శనివారం 9 నవంబర్ 2024

బిసి గురుకుల పాఠశాల

సమస్యల వలయంలో బీసీ గురుకుల విద్యాలయం

ప్రజాశక్తి - నిజాంపట్నం

నిరుపేద విద్యార్థుల పాలిట వరంగా ఉన్న గురుకులం ప్రస్తుతం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. మహాత్మ జ్యోతి బాపూలే బీసీ (బాలుర) గురుకులంకు సమస్యలు చుట్టుముంటాయి. దీంతో గురుకులంలో సౌకర్యాలు, సదుపాయాలు కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గురుకులంలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 300మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు, సదుపాయాలు లేక సమస్యలతో అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు సరిపడా మరుగు దొడ్లు లేవు. దానికి తోడు ఉన్న మరుగుదొడ్లకు తలుపులు లేవు. విద్యార్థులు వాడుకోవడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న నీటి చేతి పంపుల్లో కొన్ని మరమ్మతులకు గురి కావడంతో మిగితా ఉన్న వాటితోనే విద్యార్థులు సరిపెట్టుకుంటున్నారు. ఈ కారణంగా నీటి సమస్య ఉంది. వంట గది, గురుకులంలోని భవనం అక్కడక్కడ స్లాబు పెచ్చులూడి పడుతున్న కారణంగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు బిక్కు బిక్కు మంటున్నారు. ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపం కారణంగా ఇటీవల కొంత మంది విద్యార్థులు బయట నుంచి మద్యాన్ని గురుకులంలోకి తీసుకువెళ్లి సేవిస్తూ పట్టుబడిన ఘటనలు చోటు చేసుకున్నారు. ఆ విద్యార్థులపై ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి గురుకులంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాలల హక్కుల రక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

బాలల హక్కులు పరిరక్షించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి మండలంని వివిధ అంగన్‌వాడి సెంటర్స్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలతో ముఖాముఖిగా మాట్లాడారు. పోషణ కిట్స్ అందించారు. పాఠశాల గదులు శుభ్రత లేవని, బూజులు పట్టి ఉన్నాయని, కంప్లైంట్ బాక్స్ మూలన పెట్టారని తెలిపారు. పాఠశాల ఆవరణలో బయటి వ్యక్తులు ఫోన్లు వాడటంపై ఇన్నార్థి హెచ్ఎం శాంతి ప్రియపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం తనిఖీ చేయగా శుభ్రత లేదని, ప్లేట్స్ శుభ్రంగా క్లీన్ చేయటం లేదని పిర్యాదులు అందినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాల్లో సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమం చూడని ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వాలని ఎంపిడిఒను ఆదేశించారు. స్టాకు రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయాల్లో పోలీసు పెట్రోలింగ్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఝాన్సీ, సిడబ్ల్యుసి మెంబర్ నీలిమ, డిసి పిఓ పురుషోత్తంరావు, పోలీసు సిఐ వెంకటరమణ, ఎఎస్ఐ అల్లా భాష పాల్గొన్నారు

ముదిరిన 'వెలుగు' రాజకీయం

తనపై రాజకీయ ఒత్తిడి ఉందంటూ ఎపిఎం అసహనం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో వెలుగు రాజకీయాలు ముదిరి పాకానపడ్డాయి. వెలుగు కార్యాలయంలో రాజకీయాల ప్రవేశించడంతో మునుపెన్నడూ లేని విధంగా మండలంలో డ్వాక్రా మహిళల్లో ఆందోళన నెలకొంది. వెలుగు కార్యాలయంలో పనిచేసే అధికారులు, ఆదిపత్య రాజకీయాలకు లొంగిపోయారంటూ పలు డ్వాక్రా సంఘాలు, విఓఎలు విమర్శించటం. తనపై రాజకీయ ఒత్తిడి ఉందంటూ ఎపిఎం అసహనం వెలుబుచ్చటం చూస్తే వెలుగు రాజకీయాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం అవుతున్నాయి. మండలంలో 12 వందల డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఒక్కో గ్రూపులో 10 మంది సభ్యులు ఉన్నారు. 12 వేల మంది మహిళలు డ్వాక్రా సంఘాల్లో ఉండి, పొదుపు చేసుకుంటూ ప్రభుత్వం నుండి వచ్చే అనేక పథకాలను పొందుతున్నారు. వీరికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ 38మంది విఓఎలు పనిచేస్తున్నారు. అయితే నాలుగు నెలల క్రితం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 మంది విఓఏలను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించిన విషయం 'ప్రజాశక్తి' పాఠకులకు తెలిసిందే. అయితే తొలగించబడిన వారిలో కొంతమంది హైకోర్టు నాశ్రయించారు. కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, తమను మళ్లీ విఓఎలుగా విధుల్లోకి తీసుకోవాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే అధికారులు మాత్రం వారిని విధుల్లోకి తీసుకోకుండా గ్రామ సంఘాల తీర్మానాలు ఉంటేనే విధుల్లోకి తీసుకుంటామంటూ చెబుతున్నారు. గత నెలరోజుల కాలంగా ఈ విషయం జరుగుతూ ఉంది. అయితే తాజాగా శుక్రవారం తొలగించబడిన విఓఎలు, కొంతమంది డ్వాక్రా సంఘాల లీడర్లతో పాటు సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు వెలుగు కార్యాలయానికి వచ్చారు. కార్యాలయంలో ఉన్న ఎపిఎం జ్యోతి ప్రసాద్‌ను నిలదీశారు. కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తమను విధుల్లోకి తీసుకోవాలని, గ్రామాల్లో ఉన్న రాజకీయాల ప్రభావానికి లొంగిపోవద్దని హెచ్చరించారు. సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి మల్లారెడ్డి, సిపిఎం కార్యదర్శి తలుపునేని రామారావు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న విఓఎలను, గ్రామైఖ్య సంఘం నాయకురాలు నాగలక్ష్మి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తొలగించడంలో ఆంతర్యం ఏమిటని, కొత్తగా తీసుకున్న వారిని గ్రామ సంఘాల తీర్మానాలు లేకుండానే ఎలా తీసుకున్నారని ఏపిఎంను నిలదీశారు. కోర్టు తీర్పు వీరికి అనుకూలంగా వచ్చిన విధుల్లోకి ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. గ్రామ్య సంఘం అధ్యక్షురాలు బాచిన నాగలక్ష్మి కేవలం కక్షపూరితంగానే తొలగించారని ఆరోపించారు. తొలగించబడిన విఎఒలకు అండగా నిలబడిందని, ఆమెను తొలగించడం అన్యాయమని అన్నారు. అయితే గ్రామ సంఘాల తీర్మానాల ద్వారానే తాము విధుల్లోకి తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తాము సొంతంగా ఏమి చేయలేమని అన్నారు. తనపై రాజకీయ ఒత్తిడి ఎక్కువగా ఉందని అన్నారు. తాను ప్రస్తుతం బాగా ఒత్తిడికి గురవుతున్నానని ఏపిఎం ప్రసాదు అసహనం వ్యక్తం చేశారు. తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం కార్యాలయం ముందు నిలబడి 'తొలగించిన విఒ లను, గ్రామైక్య సంఘం లీడర్ నాగలక్ష్మి విధుల్లోకి తీసుకోవాలని" "డ్వాక్రా సంఘాల్లో రాజకీయాలు వద్దు వద్దని, విఒలను విధుల్లోకి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. సిఐటియు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు వర్ధిల్లాలని" నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు తొలగించబడిన విఒఎలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ముందు నిరసన తెలుపుతున్న విఓలు

అన్నదానం ప్రారంభించిన అన్నం సతీష్ ప్రభాకర్

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - బాపట్ల

శాసన మండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధారణ భక్తులకు 40రోజులపాటు అన్నదానం శుక్రవారం పట్టణంలో సోమేశ్వర స్వామి దేవస్థానంలో సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. గత 19ఏళ్లుగా తామే స్వయంగా అన్న వితరణకు అయ్యే పూర్తి ఖర్చులు భరించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 41రోజులపాటు నిత్యం 1వెయ్యి నుండి 1500 మంది వరకు అన్నం వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

చెరుకుపల్లి : మండల కేంద్రమైన చెరుకుపల్లి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో 15వ సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదానం ప్రారంభించారు. శుక్రవారం నుండి 42 రోజులపాటు అయ్యప్ప స్వామి భక్తులకు, శివ స్వాములకు, భవాని మాలదారులైన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తుల సహాయ సహకారాలతో 14ఏళ్ల నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు కందుల వెంకటేశ్వరరావు దంపతులచే అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. మొదటిరోజు 100 మంది భక్తులకు అన్నదానం చేశారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - అద్దంకి

గుండ్లకమ్మలో ఈతకు వెళ్లి గల్లంతైన తేలుకుంట్ల వెంకటనారాయణను అగ్నిమాపక అధికారులు శుక్రవారం గుండ్లకమ్మలో జల్లెడ పట్టి గజ ఈతగాళ్లు మృతదేహాన్ని బయటకు తీశారు. మండలంలోని బల్లపల్లికి చెందిన వెంకటనారాయణ గురువారం తన స్నేహితులతో కలిసి గుండ్లకమ్మ నదిలో ఈతకు దిగాడు. ఈ క్రమంలో వెంకటనారాయణ నీటి ప్రవాహానికి గల్లంతయ్యాడు. మృతుడు స్టూడియో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

బాపట్ల : చెరువు జమ్ములపాలెం సమీపంలో పజేటి కాల్వలో గుర్తు తెలియని పురుషుడి శవం కొట్టుకొచ్చినట్లు స్థానికులు గుర్తించారు. గ్రామస్తుల ద్వారా గుర్తు తెలియని శవం సమాచారం తెలుసుకున్న, చెరువు జమ్ములపాలెం వీఆర్ఓ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 35 %-%40ఏళ్ల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి శవం గుర్తు పట్టలేని స్థితిలో ఉందన్నారు. ఈ మేరకు బాపట్ల రూరల్ పోలీసులకు సమాచారం అందించినట్లు వీఆర్ఓ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల శవాగారానికి తరలించారు. బాపట్ల రూరల్ పోలీసులు గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలం విద్యుత్ సబ్ స్టేషన్లో రెండో శనివారం మెయింటు నెన్స్‌లో భాగంగా రాకింపాడు పీ డర్‌పై ఉన్న గాంధీనగర్, బోస్ నగర్, అబ్బన గూడవల్లి, క్రాప, రాకిం పాడు, కుచ్చెలపాడు, తాడిగిరిపాడు గ్రామాలకు శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగు తుందని ఎఇ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భట్టిప్రోలు, పెదపులివర్రు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శాంతకుమారి తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

విగ్రహం దిమ్మె ఏర్పాటుపై గందరగోళం

వైద్యశాల్లో పరామర్శిస్తున్న మాజీ స్పీకర్ కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో డివైడర్‌పై కోన ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటుకు దిమ్మె నిర్మాణంపై గురువారం అర్ధరాత్రి గందరగోళం నెలకొంది. రహదారి వెడల్పు నేపథ్యంలో డివైడర్‌పై విగ్రహాలను గతంలో తొలగించారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యాక వాటిని మళ్లీ యధాతథంగా ఏర్పాటుకు బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ సానుకూలంగా ఉన్నారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే వైసిపి నాయకులు కోనా ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటుకు అర్ధరాత్రి పాత బస్టాం డు వద్ద డివైడర్ పై దిమ్మె నిర్మించేందుకు రాళ్లూ రప్పలు చేర్చి కట్టుబడి పనులు ప్రారంభిం చారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు పోలీ సులు అక్కడికి చేరుకొని ప్రస్తుతానికి దిమ్మె నిర్మిం చేందుకు వీల్లేదని టిడిపి నాయకులు పట్టుబట బారు. వైసిపి, టిడిపి నాయకులు మధ్య కొంత వాగ్వి వివాదం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి దిమ్మనిర్మాణానికి మున్సి పాలిటీ నుండి అనుమతులు ఉన్నాయాని ప్రశ్నించారు. మున్సి పాలిటీ నుండి నిర్మాణానికి అనుమతు లు లేకపోతే దిమ్మ కట్టేందుకు వీలు లేదని సీఐ మహమ్మద్ జానీ కట్టుబడిని నిలుపు చేశారు. కొంతమేర కట్టిన దిమ్మను వైసిపి నాయకులు తొలగించారు. ఇదిలా ఉండగా వైసిపి వికలాంగుల విభాగం నాయకుడు చల్లా రామయ్య దిమ్మ కట్టాల్సిందేనని పట్టు పట్టి అక్కడే భీష్మించుకుని కూర్చున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన పెనుగులాటలో రామయ్యకు దెబ్బలు తగిలాయని బాపట్ల ఏరియా ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి శుక్రవారం ఏరియా వైద్యశాలకు వెళ్లి రామయ్యను పరామర్శించారు

రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం

న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న శాసన సభ్యులు నరేంద్రవర్మ బాపట్ల వచ్చాక ఏమి చేస్తాడనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. బాపట్ల ప్రథమ శాసనసభ్యుడు, కాంగ్రెస్ మాజీ శాసన సభ్యులు మంతెన వెంకటరాజు విగ్రహాన్ని కోనా పెట్రోల్ బంకు ఎదురు యధావిధిగా ఏర్పాటు చేశారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహాలు ఇప్పటివరకు పునర్నిర్మాణం చేసే ప్రయత్నం చేయలేదని ప్రజల్లో చర్చ జరుగుతోంది. అకస్మాత్తుగా అర్ధరాత్రి కోన ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటుకు దిమ్మె నిర్మాణం వివాదం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.

విగ్రహనిర్మాణ పనులు ఆపేస్తున్న మున్సిపల్ సిబ్బంది

చెరువుల ఆధునీకరణకు సమగ్ర నివేదిక

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు అంచనాలను తయారు చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో సాగునీటి చెరువులు, కాలువల పరిస్థితులు, జిల్లాలో చేపట్టిన సాగునీటి చెరువులు, కాలువల ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చెరువులు, కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారీగా మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు అంచనాలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో త్వరలో చేపట్టనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ముందస్తు చర్యలు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారి ఎస్.వరలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

న్యాయవాదులపై

జేసీ అనుచిత వ్యాఖ్యలు తగవు

ఒంగోలులో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకష్ణ కోర్టు విచారణ సమయంలో మొండి ప్రవర్తన, న్యాయవాదులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం తగదని ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి మోహన్‌దాస్ తెలిపారు. న్యాయవాదులపై జెసి వైఖరిని ఖండిస్తూ ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ చేపట్టారు. కోర్టు సెంటర్ నుంచి ఒంగోలు కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నాగిశెట్టి మోహన్‌దాస్ మాట్లాడుతూ జెసి ఆర్.గోపాలకృష్ణ సుప్రీంకోర్టు తీర్పులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కేసు వ్యవహారాలు పక్కదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. న్యాయవాదులు డి.వినోద్ కుమార్, ఆలపాటి వివేకానందను జెసి కోర్టులో అవమానించారన్నారు. జెసి కోర్ట్ కూడా సివిల్ కోర్టులా కాల్ వర్క్ నిర్వహించాలని, న్యాయవాదులకు విశ్రాంతి గదులు తాగునీరు సదుపాయం కల్పించాలన్నారు. ఈ ప్రతిపాదనలు నెరవేరేవరకు సంయుక్త కలెక్టర్ కోర్టు విధులకు న్యాయవాదులు హాజరు కాకూడదని తీర్మానించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు అందజేశారు. కార్యక్రమంలో ఒంగోలు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏల్చూరి సురేంద్రబాబు, సంయుక్త కార్యదర్శి ఎస్.రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు కరవది రాఘవరావు, ఆలపాటి వివేకానంద, బొడ్డు భాస్కరరావు, పాదిలి శ్రీనివాసులు, షేక్ ఉస్మాన్ సాహెబ్, ఒంగోలు అడ్వకేట్స్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న న్యాయవాదులు

అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో

లాభసాటిగా సాగు

న్యూజిలాండ్‌లో ఉద్యాన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతులు అత్యాధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని సాగును లాభసాటిగా మార్చుకోవాలని ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ సూచించారు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా అక్కడ వివిధ వ్యవసాయ క్షేత్రాలలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానంతో రైతాంగం అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. న్యూజిలాండ్‌లో రైతులు వాతావరణ పరిస్థితులు, పంటలలో తెగుళ్ల వ్యాధులను తెలుసుకునేందుకు ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు రైతులకు నూతన యంత్ర పరికరాలు, ఆధునిక పద్ధతులు ఉపయోగించేలా రైతులను చైతన్యం చేసి.. అండగా నిలవాలన్నారు. అనేక మంది యువ రైతులు భిన్న సాగు పద్ధతులు అవలంబిస్తూ అద్భుత ఫలసాయం గడిస్తున్నారని తెలిపారు. ఆధునిక యంత్రాలతో సకాలంలో పనులు పూర్తి చూసేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. న్యూజిలాండ్ వ్యవసాయ రంగంలో సాంకేతిక యాంత్రీకరణ అమలుచేస్తుందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిభారం తగ్గిస్తూ.. మరింత సమర్ధవంతంగా యంత్రాలు ఉపయోగిస్తున్నారన్నారు. నీటి పొదుపును పాటిస్తూ అవసరాలకు అనుగుణంగా జల వనరులను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. నీటి నిల్వ విధానాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటలు కివి, యాపిల్, స్ట్రాబెర్రీ, పియర్స్ కేంబ్రిడ్జ్‌లను సందర్శించారు. ఆధునిక యంత్రాలతో సమయపాలన పంటల అధిక దిగుబడిపై యువరైతులను అడిగి తెలుసుకున్నారు. పంట ఉత్పత్తుల తీరు, పెట్టుబడులు, పంటలకాల పరిమితి, వాతావరణ పరిస్థితులపై ఆరా తీశారు.

పండ్ల తోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్రవర్మ

విద్యుత్ శాఖ మంత్రితో భేటీ

న్యూజిలాండ్ విద్యుత్ శాఖ మంత్రి సిమియన్ బ్రౌన్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నరేంద్రవర్మ భేటీ అయ్యారు. న్యూజిలాండ్లో విద్యుత్ పంపిణీ విధానం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యూజిలాండ్‌లో విద్యుత్ రంగం ప్రధానంగా జలశక్తి, భూఉష్ణ శక్తి, పెరుగుతున్న పవన శక్తి వంటి పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ రంగంలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడ నూతన విద్యుత్ విధానాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ మద్దుకూరి దిలీప్, టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, అశోక్ గోరంట్ల తదితరులు ఉన్నారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకో..

ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ అధికారులపై వైసిపి అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ హెచ్చరించారు. గురువారం జగన్ మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తే అధికారులను ఏదో చేస్తామని బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. వైసిపి మళ్ళీ అధికారంలోకి రావటం ఓ కలగానే మిగులుతుందన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు వైసిపిని 11 సీట్లకే పరిమితం చేసిన జగన్ సిగ్గు రాలేదని విమర్శించారు. వైసిపి సోషల్ మీడియా సైకోలు సొంత తల్లి, చెల్లిని అసభ్యంగా వేధిస్తే జగన్ పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కన్నెర్ర చేస్తే జగన్ రాష్ట్రంలో తిరగలేడన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, ప్రమాద సమయంలో సభ్యత్వం కార్యకర్తకి అండగా ఉంటుందన్నారు.

అపార్ ఐడి నమోదులో

విద్యార్థుల వివరాల నమోదు వేగవంతం

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యుడిఐఎస్ఇలో ప్రతి విద్యార్థి పేరు, వివరాలను నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. విద్యార్థుల సర్వే, అపార్ ఐడి నమోదు ప్రక్రియపై అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక విద్యార్థి-ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యుడిఐఎస్ఇ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన వెబ్‌సైట్ లోనే వివరాలు నిక్షిప్తం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 77,934 మంది ప్రైమరీ విద్యార్థులు ఉండగా 65,811 మంది వివరాలను నిక్షిప్తం చేయగా అపార్ ఐడి వచ్చిందన్నారు. అప్పర్ ప్రైమరీ లో 56,834 మంది ఉండగా 43,753 మందికి అపార్ ఐడి లు వచ్చాయన్నారు. సెకండరీ లో 35,001 మందికి గాను 19,918 మందికి ఐడి లు వచ్చాయని, హయ్యర్ సెకండరీ (ఇంటర్మీడియట్)లోని 19,354 మంది విద్యార్థులు ఉండగా, 3,854 మంది విద్యార్థులకు అపార్(ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీలు వచ్చాయని వివరించారు. ప్రస్తుత ఆన్ లైన్ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆధార్ కార్డులు, స్టడీ సర్టిఫికెట్లలో విద్యార్థుల పేర్లు, వారి ఇంటి పేర్లు, పుట్టినరోజు తేదీలు తప్పులుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో వైద్యశాలల్లోని జనన ధ్రువీకరణ పత్రాల దస్త్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. వాటిని సవరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇందుకోసం ఆధార్ కేంద్రాలను ఆయా ప్రాంతాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం చీరాల, బాపట్ల, కర్లపాలెం మండలాలలో నమోదు ప్రక్రియ జాప్యంపై ఆరా తీశారు. విద్యార్థుల సమగ్ర వివరాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఈవో ఎస్.పురుషోత్తం, ఆర్ ఐ ఓ ఎర్రయ్య, ఆర్డీవోలు, డి ఎల్ డి ఓ లు పాల్గొన్నారు.